**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ.01.01.2026** **సమయం. 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. "తెలంగాణ రైజింగ్ విజన్ -2047" లక్ష్య సాధన దిశగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. ఈ ఏడాది 4 మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.
3. రాష్ట్రంలో యూరియా కొరత లేదని రైతులకు అవసరమైనంత మేర సరఫరా చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు.
4. బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బిజెపి నాయకత్వం తెలంగాణ పై దృష్టి సారిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.

..................................................

**రేవంత్**

"తెలంగాణ రైజింగ్ విజన్ 2047" లక్ష్య సాధన దిశగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులతో పాటు మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల ఆశలు,

ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. కొత్త ఏడాదిలో ప్రతి కుటుంబం ఆశించిన ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

........జీఎస్

**దామోదర**

కొత్త సంవత్సరంలో 4 కొత్త మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులతోపాటు క్యాన్సర్ వంటి వాటికి సైతం పేదలకు పైసా ఖర్చు లేకుండా ఈ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందిస్తామన్నారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వైద్య, ఆరోగ్యశాఖ బలోపేతంపై మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. 026లో అసంక్రమిక వ్యాధుల నివారణ, చికిత్స, పాలియేటివ్ కేర్‌పై మరింత దృష్టి సారిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారికి అత్యవసర సేవలందించడానికి ఈ ఏడాదిలో వందకుపైగా క్రిటికల్ కేర్ బ్లాక్స్, ట్రామా కేర్ కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి పేర్కొన్నారు.

.......సంగారెడ్డి

తుమ్మల

రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేదని, రైతులకు అవసరమైన మేరకు సరఫరా చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సచివాలయంలో యూరియా పంపిణీపై మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని,

ఇప్పటికే రైతులకు 4 లక్షల టన్నుల యూరియాను పంపిణీ చేశామన్నారు. మొబైల్ యాప్ ద్వారా 3 లక్షలకు పైగా బస్తాల యూరియాను లక్ష మంది రైతులు కొనుగోలు చేశారని తుమ్మల తెలిపారు.

..........డెస్క్

**బండి సంజయ్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం**

బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. నిన్న కరీంనగర్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ... ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో ''కాంగ్రెస్ ముక్త్ భారత్'' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామని చెప్పారు.

......పిటిసి, కరీంనగర్

పొన్నం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి సంప్రదాయ స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటం, లడ్డుప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌లో ఈ రోజు నుంచి ఈ నెల 31 వరకు నిర్వహించనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

.........యాదాద్రి

**అడ్లూరి లక్ష్మణ్**

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని ఈరోజు ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

........పిటిసి, జగిత్యాల జిల్లా

**పర్యటన**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని ఎల్లుండి దర్శించుకోనున్నారు. దీంతో, పర్యటన ఏర్పాట్ల ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, పోలీసు సూపరింటెండ్ అశోక్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సభా స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్, శిలాఫలకం, గుడి ఆవరణ ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

.......జగిత్యాల

**మరణం**

జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హృతిక్ రెడ్డి జర్మనీ దేశంలో మరణించాడు. నిన్న తాను నివాసం ఉంటున్న ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా భయాందోళనలతో మంటల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ఇంటి కిటికీలోంచి కిందకు దూకగా తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. జర్మనీ లో ఉన్నత విద్యాభ్యాసంతో పాటు ఉద్యోగం చేస్తున్న హృతిక్ రెడ్డీ అకాల మరణంతో మల్కాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. మృతదేహాన్ని గ్రామానికి తరలించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

........జనగామ

**మక్తల్**

మక్తల్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర క్రీడ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మూడు కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ...

**Byte: రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి..**

.....PTC, Mahabubnagar

**కెటిఆర్**

'వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా ప్రారంభించాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు, సిరిసిల్ల శాసనసభ్యులు తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్మించిన వర్కర్ టు ఓనర్ పథకం

షెడ్లను నిన్న ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తారకరామారావు మాట్లాడుతూ ....

**కెటిఆర్ సౌండ్ బైట్ ............**

.......పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**ఉత్తమ్**

పోలవరం ప్రాజెక్టు ఆధారిత విస్తరణ ద్వారా గోదావరి నదీ జలాల్ని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను అడ్డుకుని.. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు పరిపాలనపరమైన, న్యాయపరమైన చర్యలు చేపట్టామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల వాటాను, భవిష్యత్తు ప్రాజెక్టుల విషయంలో తీసుకున్న చర్యలు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

...డెస్క్

**శ్రీధర్ బాబు**

మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కులో వెయ్యి కోట్ల రూపాయలపెట్టుబడితో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో మంత్రితో కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులు నిన్న సమావేశమైన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అక్కడ మొత్తం 64 పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని, ఇందులో 36 నిర్మాణాలు పూర్తి చేసుకుని

కార్యకలాపాలు మొదలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇవి ప్రారంభమైతే 5 వేల మందికి తక్షణం ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

......డెస్క్

**పోచారం**

కల్యాణ లక్ష్మీ పథకం ఆర్థిక భరోసా మాత్రమే కాదని.. తల్లిదండ్రుల కన్నీళ్లను చిరునవ్వులుగా మార్చిన సామాజిక భద్రతకు నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 78 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 78 లక్షల పైచిలుకు విలువైన చెక్కులను రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఆయన పంపిణీ చేశారు.

........కామారెడ్డి